


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 16 2023 | www.navatelangana.com

# బరిలో.. నిలిచేది వీరే..

రంగారెడ్డి జిల్లా
8 నియోజకవర్గాల్లో
211 మంది పోటీ

- మొత్తం నామినేషన్లు 280
- పరిశీలన తొలగించినవి 31
- 38 మంది ఉపసంహరణ
- 211లో ఆ 8 మంది ఎవరో..!
- ప్రధాన పార్టీల మధ్యే పోటీ




అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరో తేలిపోయింది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని నియోజకవర్గాల్లో పోటీలో ఉండేవారు ఎవరో స్పష్టమైంది. బుధవారంతో ఉపసంహరణ గడువు ముగిసింది. బరిలో నిలిచే అభ్యర్థులను ఎన్నికల అధికారులు ప్రకటించారు. వీరికి గుర్తులను కూడా కేటాయించారు. బరిలో చాలా మంది ఉన్నప్పటికీ పోటీ ప్రధాన పార్టీల మధ్యే ఉండనుంది.

2లో...

నవతెలంగాణ రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

## తాండూర్‌లో కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- 400 మంది దిగ్గజ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి
- తాండూర్‌లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేక పవనాలు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఊహించని బిగ్ షాక్ తగిలింది. తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు 400 మంది కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ బషరత్ అలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ అలీంభాయ్ ఆధ్వర్యంలో 400 మందికి పైగా కాంగ్రెస్ దిగ్గజ నాయకులతో పాటు కార్యకర్తలు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే, గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరి చేరికతో తాండూర్‌లో కాంగ్రెస్ ఖాళీ అవుతోంది. ఆ పార్టీ అభ్యర్థికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సీనియర్ నాయకులు సుల్తాన్‌భాయ్, నవాబ్‌భాయ్, ఇస్మాయిల్‌ఖాన్, ముజాఫర్, మోయీస్, బషీర్ భాయ్, కయ్యూం ఖురాన్, మహిళా లీడర్ రేణుక, జహంగీర్, సత్తార్, అబ్దుల్ జఫార్, గులామ్, ఖాజుద్దీన్‌తో తదితరులు ఉన్నారు.



## సీసీరోడ్డు వివాదంలో మహిళ మృతి

- తమ స్థలం నుంచి సీసీరోడ్డు వేయొద్దని మహిళ ఆందోళన
- మూడు రోజులుగా వార్డు సభ్యుడు, మహిళ మధ్య ఘర్షణ
- కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్న మహిళ

7లో...

## మహిళ దారుణ హత్య

- గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- మంచాల మండలానికి చెందిన మహిళగా గుర్తింపు
- నిందితులను త్వరలోనే పట్టుకుంటాం : సీఐ

వార్త మెయిన్ పేజీలో...

## అప్పుడు ఎట్లుండే తెలంగాణ.. ఇప్పుడు ఎట్లా అయిందో ఆలోచించండి

- రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్‌గౌడ్
- శంషాబాద్‌లో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నపం
- అడుగడుగునా జన నీరాజనం

2లో...



## సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

- కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ పుస్తకం లేని గ్రంథాలయం లాంటిది
- పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మొద్దు
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు
- ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలో అడుగు పెడతా



- నియోజకవర్గంను అభివృద్ధి చేయడంలో మంచిరెడ్డి విఫలం
- సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య
- పాషా, నరహరిల గ్రామం జపాల్ నుంచి ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-మంచాల

ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యం అని, కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ పుస్తకం లేని గ్రంథాలయం లాంటిదని, ఓటర్లు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ప్రచారం నిర్వహించారు. కామ్రేడ్స్ పాషా, నరహరిల స్వగ్రామం

మిగతా 2లో...

## తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ



నవతెలంగాణ-మియాపూర్

తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడలో మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను దేశం లోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే రూ.2వేల ఆసరా పింఛన్‌ను రూ.5వేలకు పెంచడంతోపాటు మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్టు చెప్పారు. ఈ పథకం ద్వారా ఆడపడుచుల బ్యాంక్ ఖాతాల్లో నెలకు రూ.3వేలు జమ అవుతాయని తెలిపారు. వచ్చే జనవరి నుంచి రేషన్‌దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కోటి మందికి రూ.5 లక్షలకు కేసీఆర్ జీవిత బీమా పథకం అమలు చేయనున్నట్టు చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధరను బీజేపీ రూ.1000లకు పెంచితే.. అధికారంలోకి వచ్చిన వెం టనే రూ.400 లకే అందించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని వివరించారు.

## బీఆర్ఎస్‌లోకి నర్కూడ నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు



నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని నర్కూడ నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం నర్కూడ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్టీలో చేరిన సంఘం సభ్యులకు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పీటీసీ నీరటి తన్వీరాజుముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షులు కే. చంద్రారెడ్డి, బుర్కుంట సతీష్, స్పందన సందనవెళ్లి శ్రీనివాస్, నీరటి మహేష్, టి.కుమార్, శివాజీ నీరటి అశోక్, చెంగలి రాజు, లింగం శ్రీశైలం, రక్షిత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బరిలో నిలిచేది వీరే..

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లాలోని 8 నియోజకవర్గాల నుంచి 280 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో వివిధ కారణాలతో దరఖాస్తుల పరిశీలనలో భాగంగా 31 మంది అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు తొలగించారు. మరో 38 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో 211 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో నిలిచారు.

జిల్లాలో అత్యధికంగా నామినేషన్లు దాఖ లు చేసిన నియోజకవర్గం జాబితాలో ఎల్‌బీనగర్ నిలిచింది. ఇక్కడ 62 నామినేషన్లు వేయగా.. 5 దరఖాస్తులు తిరస్కరించబడగా, 9 మంది విత్‌డ్రా చేసుకోగా ప్రస్తుతం 48 మంది బరిలో నిలిచారు. అత్యల్పంగా నామినేషన్లులు దాఖలు చేసిన జాబి తాలో చేవెళ్ల నిలిచింది. ఇక్కడ 19 మంది ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తులు చేసుకోగా నాలుగు దర ఖాస్తులు తిరస్కరించారు. మరో ముగ్గురు విత్‌డ్రా చేసుకోగా ప్రస్తుతం 12 మంది బరిలో ఉన్నారు.

| అసెంబ్లీ | దరఖాస్తులు | తిరష్కరణ | వ్యాలిడ్ | విత్‌డ్రా | అభ్యర్థులు |
|---|---|---|---|---|---|
| ఇబ్రహీంపట్నం | 39 | 4 | 35 | 7 | 28 |
| ఎల్‌బీనగర్ | 62 | 5 | 57 | 9 | 48 |
| మహేశ్వరం | 34 | 2 | 32 | 5 | 27 |
| రాజేందర్‌నగర్ | 33 | 7 | 26 | 1 | 25 |
| శేరిలిగంపల్లి | 41 | 5 | 36 | 3 | 33 |
| చేవెళ్ల | 19 | 4 | 15 | 3 | 12 |
| కల్వకుర్తి | 28 | 1 | 27 | 3 | 24 |
| షాద్‌నగర్ | 24 | 3 | 21 | 7 | 24 |
| మొత్తం | 280 | 31 | 249 | 38 | 211 |

### ఎనిమిది నియోజకవర్గాలు.. 211 మంది అభ్యర్థులు

రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో 211 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 211 మంది విజయం సాధించి ప్రజాప్రతినిధిగా ప్రాతిని ధ్యం వహించేంది మాత్రం ఎనిమిది మంది మాత్రమే. ఈ ఎనిమిది ఎవరు అనేది తేలాల్సి ఉంది.

### వికారాబాద్ జిల్లా :

వికారాబాద్ జిల్లాలో తాండూర్ నియోజక వర్గంలో 21 మంది బరిలో ఉన్నారు. నలుగురు విత్ డ్రా చేసుకున్నారు. కొడంగల్‌లో మొత్తం 13 మంది బరిలో ఉన్నారు. ఇద్దరు ఉపసంహరించుకోగా.. ఒకరిది స్క్రూటీలో తిరస్కరించారు.

# సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

జపాల్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాన్‌వెస్లీ మాట్లాడారు.. పోరాటాల గడ్డ జపాల్ నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే ఉన్నప్పుడే ఇబ్రహీంపట్నంలో అభివృద్ధి జరిగిందన్నారు. అప్పుడు ఉన్న ప్రభుత్వాలతో కొట్లాడి మరీ నిధులు తీసుకొచ్చారని గుర్తు చేవారు. పాఠశాలలల నిర్మాణం, కమ్యూనిటీ భవనాల నిర్మాణం, గ్రామాల్లో సీసీరోడ్లు వేసినట్టు తెలిపారు. రైతులకు సాగునీరు అందించారని తెలిపారు. ఇతర ఎమ్మెల్యేలు చేసిందేమీ లేదన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా.. ప్రజా సమ్యలు పరిష్కారం కావాలన్నా.. సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు డబ్బు, మద్యంతో ఓట్లు కొనగోలు చేయాలని చూస్తున్నారని అన్నారు. వారి మాయమాటలకు మోసపోవద్దని సూచించారు. అధికారం కోసం అమలు కానీ మేనిఫెస్టో విడుదల చేసి, అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తున్నారని అన్నారు. ఆ పార్టీల అభ్యర్థులను ఓడించాలన్నారు. నిత్యం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టు పార్టీల నాయకులను గెలిపించాలని తెలిపారు.

సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో అసెం



బ్లీలో అడుగు పెడతానని అన్నారు. 15ఏండ్లుగా ఇబ్రహీంపట్నంను అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిధులు, నియమకాలు, నీళ్లు వస్తాయని భావిస్తే ఒరిగిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ధరణి పేరుతో పేదల భూములను లాక్కున్నారని మండిపడ్డాడు. గతంలో ఇచ్చిన ప్రభుత్వ భూములు, సీలింగ్, పోరంబోకు, అసైండ్ భూములకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదని అన్నారు. దాంతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతులు భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మద్యం, డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే కుట్ర చేస్తున్నాడని అన్నారు. వీరికి ఓట్లతోనే బుద్ధి చెప్పాలన్నారు. పాషా, నరహరిల ఆశయాలను సాధించాలంటే తమతోనే సాధ్యం అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. స్వామెల్, మండల కార్యదర్శి ఎన్.శ్యామ్‌సుందర్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాస్



రెడ్డి, కే.జగన్, జీ.నర్సింహ, ఆర్.జంగయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.రాజు, డి.మమత అజయ్‌బాస్, పి.కృష్ణ, లెనిన్, హాఫిజ్ పాషా, పార్టీ జపాల్ గ్రామ కమిటీ కన్వీనర్ యాట పాండు, సర్పంచ్ సయ్యద్ నహీద రావుఫ్, ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు ఏ.జంగయ్య, ఏ.యాదయ్య, ఎం.ఫయాస్, చీదేడ్ సర్పంచ్ బైరిక రమాకాంత్‌రెడ్డి, బండ లేమూర్ మాజీ సర్పంచ్ పి .వీరయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ యాట జగన్, జపాల్ కో-ఆప్షన్ సభ్యులు ఓరుగంటి భాస్కర్‌గౌడ్, అవాజ్ సంఘం నాయకులు సయ్యద్ రజాక్ పాషా, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అప్పుడు ఎట్లుండే తెలంగాణ.. ఇప్పుడు ఎట్లా అయిందో ఆలోచించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్‌గౌడ్
- శంషాబాద్‌లో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విన్నపం
- అడుగడుగునా జన నీరాజనం

నవతెలంగాణ-శంషాబాద్

2014 కంటే ముందు తెలంగాణ ఎట్లుందో ఇప్పుడు తెలంగాణ ఎట్లుందో ఒకసారి ఆలోచించి ప్రజలు ఓటేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తన ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నర్కూడ, చౌదర్‌గూడ, సుల్తాన్‌పల్లి, కాచారం, రాయన్నగూడ, నానాజీపూర్, మల్కారం, కవేలిగూడ, రామంజపూర్, బోటిగూడ గ్రామాల్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. నర్కూడ గ్రామంలో జడ్పీటీసీ నీరటి తన్వీరాజుముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2014 కంటే ముందు తెలంగాణ



అంతట విద్యుత్తు కొరతతో రైతులు అల్లాడిపోయారని అన్నారు. తాగునీటి కోసం ప్రజలు రోడ్లెక్కి కొట్టుకో వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దూరదృష్టిలో అభివృద్ధి చేశారన్నారు. మండలంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, డ్వాక్రా సంఘాలు, ప్రభుత్వ పాఠశాలల భవనాలు ఇలా అనేక రకాల అభివద్ధి పనులు చేశామని తెలిపారు. ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దళిత బంధు, బీసీబంధు పథకాలు అమలు చేశామన్నారు. గ్రామాలలో లింక్ రోడ్లు అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలో భూముల ధరలు పెరిగాయని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. ఇప్పటికే చాలా చేశామని.. ఇంకా చేయాల్సింది చాలా ఉందని తనను గెలిపిస్తే ఆ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జడ్పీటీసీ తన్వీరాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ చిన్న ఆపద వచ్చినా నేనున్నానని భరోసా ఇస్తున్న గొప్ప నాయకుడని అన్నారు. ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ సుపరిచితుడయిన ప్రకాష్‌గౌడ్ గెలిస్తేనే రానున్న ఐదేండ్లు పరిపాలన సజావుగా సాగుతుందని అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నీలం మోహన్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షులు కే. చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు ఆర్. గణేష్ గుప్తా, సర్పంచులు దండు ఇస్తారి, కటికల రాజ్ కుమార్,





పొగాకు రాంగోపాల్ కల్పనసింహారెడ్డి, మాధవి యాదగిరిరెడ్డి, దేవరకొండ రమేష్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్లు బుర్కుంట సతీష్ బొమ్మ దవణాకర్‌గౌడ్, కే.శ్రావణ్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల మోహన్‌రావు, ఉపాధ్యక్షులు ఆనెగోని శ్రీకాంత్‌గౌడ్, యూత్ మండల అధ్యక్షులు ఎన్. రాజశేఖర్‌గౌడ్, ఇందిరా కృష్ణగౌడ్, కె.సరిత రవీందర్, పీఎస్‌ఏ మాజీ చైర్మన్ కె.చంద్రశేఖర్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, జి. మల్లికార్జున్, ఎలుగని ప్రభాకర్ గౌడ్, నీరటి శేఖర్, సందనవెల్లి శ్రీనివాస్, హిరేకార్ శివాజీ, నీరటి మహేష్, అరుణ ప్రభు సాగర్, ఎడ్ల విటల్, పొగాకు రాజ్ కుమార్, మైలారం భిక్షపతి, గుండాల విశ్వనాథం, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు-ప్రగతికి మలుపు

- బీఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలాల్సిందే
- భీంభరత్ ఒక్కరు కాదు.. సైన్యమంతా నా వెంటే
- బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెబుదాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్





**నవతెలంగాణ-చేవెళ్ల**

తెలంగాణ ప్రజల భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని, అందరి సంక్షేమం కోసం కాంగ్రెస్ కార్య కర్తలు నడుంబిగించాల్సిన సమయం ఆసన్న మైందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్, చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్, గొల్లపల్లి, కమ్మెట, ఈర్లపల్లి, ఎనికేపల్లి ఇబ్రహీంపల్లి, మీర్జాగూడ, బస్తేపూర్, కిష్టాపూర్, నాంచేరి, ఘనపూర్ తదితర గ్రామాలలో కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు నడుంబిగిం చాల్సిన సమయం ఆసన్నమైందని, నిద్రాహారాలు మాని అవినీతి ప్రభుత్వానికి చెక్ పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనల్లో అవినీతి, అక్రమాలు ,భూకబ్జాలు, పెరిగిపోయాయని, దొర తనం పెరిగి పోయిందని వాటికి స్వస్తి పలకాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ కోసం ఈ ఎన్నికలు వచ్చాయని, ఎక్కడా పొరపాటు చేయ కుండా ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసేలా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గంలో గత తొమ్మిదిన్నరేండ్ల పాలనలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ప్రశాంతమైన జీవనానికి చేవెళ్లలో కాంగ్రెస్ అధికారంలోనికి రావడం ఎంతో అవసరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను వివరించారు. సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి సూచించిన సూచనలను తెలియజేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఒక యుద్ధ సైనికుల్లా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చేతి గుర్తుకి ఓటు వేయించాలని చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం వస్తేనే బడుగులకు మేలు

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి మండలాధ్యక్షులు కొండకల్ జనార్ధన్ రెడ్డి



**నవతెలంగాణ-శంకర్‌పల్లి**

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు కొండకల్ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామేనా భీంభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు వై. ప్రకాష్‌గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, మైనార్టీల మండలాధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, బలవంతరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నసిరుద్దీన్, రజనీకాంత్ రెడ్డి, ఎజాస్, తౌఫిక్,సర్తాజ్, బచ్చ గొల్ల శ్రీశైలం, శశికాంత్, సింగపురం రామచందర్, పల్లె శంకర్‌పల్లి బద్దం కృష్ణారెడ్డి, సిహెచ్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోచుకుతింటున్న బీఆర్ఎస్‌ను తరిమేద్దాం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి

**నవతెలంగాణ-షాబాద్**

తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తింటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టి, ప్రజా సంక్షేమాన్ని అందించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నెలకొల్పుదామని టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్ సతీమణి జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని హైతాబాద్, హైతాబాద్‌తండా, అంకిగూడ, పెద్దవీడు, పెద్ద వీడుతండా, నాన్ ధారాన్‌పేట్, దామర్లపల్లి, లింగారెడ్డిగూడా, సాయిరెడ్డిగూడెంలో గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి కాంగ్రెస్



ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తింటున్న దొరల పాలనకు స్వస్తి పలికి, పేద నిరుపేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నెలకొల్పుదామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రతాప్‌రెడ్డి, అనితాసురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, అశోక్, పార్టీ మహిళా మండలాధ్యక్షురాలు అశ్విని, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్‌ను గెలిపించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు



**నవతెలంగాణ-చేవెళ్ల**

సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ ను లక్షా మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు పానుగంటి పర్వతాలు అన్నారు. చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో గడపగడపకూ ప్రచారం చేస్తున్న సంద ర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ... నీళ్లు, నిధులు నియామకాలు అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రక్షసపాలన సాగుతుందనీ, యువతకు ఉద్యోగాలు లేక కొంత మంది ఆత్మహత్యలకు పాల్ప డుతున్నారనీ, మరికొంత మంది రోడ్ల పైన తిరుగుతు చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి తెలంగాణ ప్రజలను దోచుకు తింటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను అప్పనంగా పెట్టు బడిదారులకు విక్రయిస్తూ, రాష్ట్ర ఖజానాను దివాళ తీసే విధంగా చేశారని దుయ్యబట్టారు. అంతేకాకుండా తెలంగాణ ప్రజలపై రూ.ఐదు లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శిం చారు. స్థానిక ఎమ్మెల్యే ఇంట్లో నాలుగు ఉద్యోగాలు, కేసీఆర్ ఇంట్లో నాలుగు ఉద్యోగాలు వచ్చాయని ఇదే బంగారు తెలంగాణ అని వారు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఉమ్మడి పార్టీలు బల పరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభతర్‌కు గ్రామ గ్రామానా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి లక్షా మెజారిటీతో అసెంబ్లీకి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ కె. రామస్వామి, ఎం ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నారాయణ, పార్టీ మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ. మక్బూల్, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి. సుభాన్ రెడ్డి, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు వడ్ల మంజుల, గ్రామ కార్యదర్శి కృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా కొనుగంటి శశికాంత్

**నవతెలంగాణ-శంకర్‌పల్లి**

యూత్ కాంగ్రెస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడిగా కొని గంటి శశికాంత్ ఎన్నికైనట్టు ఆ పార్టీ మండలాధ్యక్షులు కొండకల్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షులు చల్ల జిల్లా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కొని గంటి



శశికాంత్‌కు ఆయన నియమాకపత్రం అందజేశారు. అనంతరం శశికాంత్ మాట్లాడుతూ తనకు పదివీ బాధ్య తలు అప్పగించిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉదయ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 16 2023 | www.navatelangana.com

## ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



**నవతెలంగాణ-మంచాల**

ప్రజల చూపు కాంగ్రెస్ వైపే ఉందని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విఫలమైయ్యారనీ, ఇటు ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రభుత్వం నుంచి నిధులు తేకుండా, సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయడంలో పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు పూర్తిగా నిరుత్సాహంతో విసుగు చెంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారనీ, ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, నాయకులు చేతాల సంజీవ, ఆవుల మల్లేష్, ఓరుగంటి లింగంగౌడ్ , మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్‌కన్నా



**నవతెలంగాణ-శంకర్‌పల్లి**

బీఆర్ఎస్‌తోని అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్ కన్నా అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం శంకర్ పల్లి మున్సిపల్‌లోని బ్లువుడ్, టీచర్స్ కాలనీ, భవాని నగర్, గాయత్రి వెంచర్, వివేకానంద నగర్ కాలనీలో బీఆర్ఎస్ మున్సిపల్, మండల నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యేగా కాలే యాదయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, సొసైటీ చైర్మెన్ బద్దం శశిధర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మారేపల్లి పాపారావు, నాయకులు రఘునందన్ రెడ్డి , మహేందర్ రెడ్డి మధు శ్రీనివాస్, ఉన్నారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లల భద్రతా వారోత్సవాలు




**నవతెలంగాణ-శంకర్‌పల్లి**

పిల్లలపై జరిగే లైంగిక దాడులపై కాపాడుకోవటం ఎలా అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్టు లెర్నింగ్ స్పేస్ ఫౌండర్ కౌముది అన్నారు. స్వచ్ఛంద సంస్థ పిల్లల భద్రతా వారోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా బుధవారం లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ శంకర్‌పల్లి మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో పోస్టర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలపై జరిగే లైంగిక దాడుల నుంచి తమను తాము కాపాడుకోవడం ఎలా అనే అంశాలపై వారికి క్లుప్తంగా వివరించినట్టు తెలిపారు. పిల్లల భద్రత కోసం ఏర్పాటు చేసిన పోక్సో చట్టం, ఇంటర్ నేట్‌తో పొంచి ఉన్న ప్రమాదాలు వంటి అంశాలపై పోస్టర్ల ద్వారా సుమారు 2000 మంది విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు వెల్లడించారు. చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సేవా-ఆధారిత క్లబ్ చైతన్య స్పందనకు చెందిన 40 విద్యార్థులు ఈ క్యాంపెయిన్‌లో పాల్గొనట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి బాలుర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ సంధానకర్తగా వ్యవహరించారు. పిల్లలందరికీ పోషక విలువలు ఉన్న పల్లిపట్టీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అంతా చీకటే

- సీఎం కేసీఆర్ హయంలోనే రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంటు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కారుకు ఓటు వేయండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి , విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి





**నవతెలంగాణ-కందుకూరు**

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అంతా చీకటే అవుతుందనీ, రైతులకు మూడు గంటలు మాత్రమే కరెంటు ఇస్తామంటున్నారని వ్యవసాయ రంగం గురించి తెలియని కాంగ్రెస్ వారికి ఓటేస్తే, అభివృద్ధి నిలిచిపోతుందనీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. 24 గంటలు ఉచితంగా ఇచ్చే సీఎం కేసీఆర్‌కే బలపరచాలనీ మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలి పించాలని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బంజారా గడ్డ తండా, దావూద్ గూడాతండా, పోచమ్మతండా, పెద్దమ్మతండా, పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళినగర్, బాచుపల్లి, జైతారం, కొత్తగూడ గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచి ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం లేదని విమర్శించారు. కరెంటు సక్రమంగా సరఫరా చేయక ఆ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినట్టు వెల్లడించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయల నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కందుకూరు మండలానికి లా కళాశాల, మెడికల్ కళాశాల, 450 పడకల ప్రభుత్వ ఆస్పత్రి మంజూరు చేసినట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ దాసర్లపల్లి గేటు వరకు మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారని తెలిపారు. మహేశ్వరంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగిందన్నారు.అభివద్ధి చూసి ఓటు వేయాలని, అభివృద్ధికే పట్టం కట్టాలని మహేశ్వరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు ఆలోచించి తమను ఆదరించి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ , నాయకులు లక్ష్మినరసింహ రెడ్డి, అనెగౌడ్ అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు మన్నే జయేం దర్, మాజీ వైస్ ఎంపీపీ సంధ్యా దామోదర్ గౌడ్, సర్పంచులు అనిత శ్రీనివాస్, సుమన్, విజయ, బాల కృష్ణ, సోమ్లానాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, సురమోనీ లలితా కుమార్, తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, నాయకులు కాకి దశరథ, పోలె మోని అశోక్, అమరేందర్ రెడ్డి, సాదా పాండు రంగారెడ్డి, పాండు గౌడ్, సామయ్య, సర్పంచ్ మంద సాయిలు, బొక్క దీక్షిత్ రెడ్డి, తాళ్ల కార్తీక్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) అభ్యర్థిని అసెంబ్లీకి పంపండి

- ఇబ్రహీంపట్నం గడ్డపై ఎర్రజెండా ఎగురవేద్దాం
- కార్మికులు, కర్షకులు, కూలీలు సీపీఐ(ఎం)కే మద్దతు ఇవ్వాలి
- ఊరురా జోరుగా సీపీఐ(ఎం) కార్యకర్తల ప్రచారం



**నవతెలంగాణ-యాచారం**

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవకాశవాద రాజకీయాలను ప్రజలంతా ఓటుతో తిప్పికొట్టి, సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిని అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్ పిలుపునిచ్చారు. బుధవారం యాచారం మండల పరిధిలోని చిన్నతుండ్ల, ధర్మన్నగూడ, నల్లవెల్లి, చింతపట్ల, నానక్ నగర్, కొత్తపల్లి, మేడిపల్లి గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల పక్షాన నిలబడే ఎర్రజెండా సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఊరురా పార్టీ నాయకులు, కార్యకర్తలు తనదైన శైలిలో ప్రస్తుత రాజకీయాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ శాసనసభ ఎన్ని కల్లో డబ్బు రాజకీయాలు, అధికార వ్యామోహం, మద్యం సీసాలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏ ఒక్క పేదవాడికి కూడా ఇండ్లు, రేషన్ కార్డు రాలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలంతా చిత్తుగా ఓడించాలని కోరారు. పేద ప్రజల పక్షాన నిలబడే సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిలు ఎంజే. వినోద్‌కుమార్, గోపిక శ్రీనివాస్, పార్టీ వార్డు సభ్యురాలు మస్కు జంగమ్మ సీనియర్ నాయకులు ఎం. విజయ్ కుమార్, కె. వినోద్ కుమార్, సామర్థి జగన్, మస్కు అరుణ, సంజీవ, బుగ్గ రాములు, జంగయ్య, యాదగిరి, రూపేందర్, భగత్, భూషణ్, రవికుమార్ పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమం ఆగిపోతుంది

- మాజీ ఎంపీపీ వట్నాల శోభాఈశ్వర్ గౌడ్

**నవతెలంగాణ-కందుకూరు**

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి శూన్యమవుతుందనీ మాజీ ఎంపీపీ వట్నాల శోభాఈశ్వర్‌గౌడ్ అన్నారు. బుధవారం కందుకూరు మండల రాచూలూరు గ్రామం చీమల వాణికుంటలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ గెలవాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అభివృద్ధి జరగాలంటే మరోసారి సబితమ్మకు ఓటు వేయాలన్నారు. అప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి నిలిచి పోతుందన్నారు ఆరు గ్యారంటీ పథకాలకు గ్యారంటీ లేదన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, నీలమ్మ ,పుష్పమ్మ చంద్రమ్మ పాల్గొన్నారు.

c m y k

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కోట్ మర్పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం బుధవారం ఇంటింటి ప్రచారాన్ని ప్రసాద్ కుమార్ కూతురు అనన్య జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు.

# నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి
- ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలన





నవతెలంగాణ-పరిగి

నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎస్పీ కోటిరెడ్డిలతో కలిసి బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించారు. పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనుల వివరాలను సాధారణ ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పనులను చేపట్టి, వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపడుతున్న పనులు, వసతులు, సదుపాయాలను పరిశీలించిన పిదప పరిశీలకులు సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలాక్సో, వికారాబాద్ రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, ఆర్ అండ్ బిడి సురేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి, తహసీల్దార్ ఆనందరావు తదితరులున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య



నవతెలంగాణ-తాండూరు

గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని ఘటన బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... బుధవారం ఉదయం 11:30 గంటలకు కంటే ముందు గుర్తు తెలియని వ్యక్తి (50-55) ఏండ్లు ఉన్నాడు. తాండూర్ రైల్వే స్టేషన్ యార్డు నందు 7వ ట్రాక్ ఎండింగ్‌లోని నెమలి చెట్టుకు ఉరివేసుకొని అక్కడే కక్కడే చనిపోయాడు. మృతుడు చాక్లెట్ రంగు డబ్బాలు కలిగిన ఫుల్ షర్ట్, నలుపు రంగు ప్యాంట్, చాక్లెట్ రంగుఫుల్ బనియన్, నీలిరంగు నెక్కర్ వేసుకున్నాడు. వికారాబాద్ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారని పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే ఈ నంబర్‌కు సంప్రదించ చాలన్నారు. అనిల్‌కుమార్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ 8466938351, 8712513854కు సంప్రదించాలన్నారు.

# ప్రజల కోసమే నా జీవితం ప్రజలే నా బలగం



- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ-నవాబుపేట

ప్రజల కోసమే నా జీవితం ప్రజలే నా బలగం అని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని పులుమామిడి, లింగంపల్లి, గుల్లగూడ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య పాల్గొన్నారు. గొల్లగూడ గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే కాలె యాదయ్యకి గొల్ల, కురుమలు డప్పు వాయిద్యాలు, కోలాటాలతో ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల మీద తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలు ఉండేవని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పరిస్థితులు అధ్వానంగా మారుతాయన్నారు. రాష్ట్రంలో లేనిపోని అల్లర్లు సృష్టించి ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. 10ఏండ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం, వ్యవసాయం, పారిశ్రామిక, విద్యుత్ అన్ని రంగాల్లోనూ గణనీయ పురోగతిని రాష్ట్రం సాధించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలెభవాని, జడ్పీటీసీ కాలె జయమ్మ, రామ్ రెడ్డి, కాందాడ నాగిరెడ్డి, ప్రశాంత్ గౌడ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, దయాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ విమల రంగారెడ్డి, నర్సింలు, బలవంత రెడ్డి, యశోదమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి



- ముదిరాజ్ చైతన్య వేదిక సమితి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మహనీయుల ఆశయా సాధనకు ముదిరాజ్ చైతన్య వేదిక సమితి కృషి చేస్తుందని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు డా. బాలకృష్ణయ్య జయంతి సందర్భంగా బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాల కృష్ణయ్య వనపర్తి నియోజక వర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసినప్పటికీ ప్రజలకు చేసిన సేవలకు ఆయనను నేటికీ కూడా అక్కడి ప్రజలు డాక్టర్ బాల కృష్ణయ్యగా ప్రజా నాయకుడిగా చూస్తారని తెలిపారు. మానవతా విలువలతో, సేవాభావంతో పనిచేసిన మహనీయుడు అని కొనియాడారు. వనపర్తి జిల్లాలో మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టాలన్నారు. అలాగే జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ఈయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ, ఇషాంత్, పి.వెంకటేష్, ఆంజనేయులు, రఘు, నాగరాజ్, శంకర్ జిల్లా, రాష్ట్ర స్థాయి ముదిరాజు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ-కొడంగల్

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి దౌల్తాబాద్ మండలం గుండేపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పి.సాయిరెడ్డి, జోగు మొగులప్పలు సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సాయిరెడ్డిల ఆధ్వర్యంలో కొడంగల్‌లోని మంజునాథ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల తీరు పట్ల బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ఎదుగుదలకు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కడీచర్ల వెంకట్ రామ్‌రెడ్డి, కె. మహిపాల్, పీహెచ్ నరసింహ తదితరులున్నారు.

## సామాన్య ఉపాధ్యాయునికి భరోసా టీఎస్ యూటీఎఫ్

- రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం

నవతెలంగాణ-నవాబుపేట

టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి సామాన్య ఉపాధ్యాయునికి భరోసా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో శాశ్వత సభ్యులుగా చేరితే, వారి కుటుంబాలకు టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అన్నారు. మండల పరిధిలోని చించల్పేట్, అకనపూర్, అత్తాపూర్ పూలపల్లి, గంగ్యాడ, నారేగూడ ఎల్లకొండ లింగంపల్లి, పులిమామిడి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు ఒక మహా భరోసా అని ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబ సంక్షేమ నిధి పథకంలో చేరిన ఉపాధ్యాయులకు తక్షణ సహాయంగా రూ.8 లక్షలు, సంక్షేమ నిధి నుండి అందజేస్తామని జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ యూటీఎఫ్‌లో శాశ్వత సభ్యులుగా చేరి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి కో కన్వీనర్ టీ పవన్‌కుమార్ మండలాధ్యక్షులు జి రాములు ప్రధాన కార్యదర్శి కే రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య సమక్షంలో మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి అనన్య చేతన్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, నాయకులు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లిలో నేడు కేటీఆర్ రోడ్‌షో విజయవంతం చేద్దాం

- మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో గురువారం మంత్రి కేటీఆర్ రోడ్ షోను ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి కేటీఆర్ రోడ్ షో కార్యక్రమం ఉంటుందని బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ బట్టు లలిత రమేష్, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తాలు తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి



**నవతెలంగాణ-మర్పల్లి**

మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాజీ మంత్రిగడ్డం ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీని అధిక మెజార్టీతో గెలిపిద్దాం



- **మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**

**నవతెలంగాణ-మియాపూర్**

శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఓటర్లను కోరారు. బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీ నగర్ కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 40 ఏండ్లలో జరగని అభివృద్ధి రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిందని తెలిపారు. గాంధీ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే నాయకుడు కాదని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటాడని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేందుకు బీఆర్ఎస్‌ను బలపర్చాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 24 లీటర్ల మద్యం పట్టివేత



- **ఎస్ఐ శ్రీధర్ రెడ్డి**

**నవతెలంగాణ-మర్పల్లి**

మండలంలోని నర్సాపూర్ పెద్ద తండాలో బుధవారం 24 లీటర్ల అక్రమ మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు మర్పల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని నర్సాపూర్ పెద్ద తండాకు చెందిన ఆంగోత్ వినోద్ కుమార్ తండ్రి పాండు నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నట్లు పక్క మాచారం అందడంతో పోలీసులు దాడి చేసి 24 లీటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం విక్రయాలు కొనసాగించిన, డబ్బుల పంపిణీ చేసినట్లు సమాచారం అందితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అన్నివర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ధ్యేయం







- **తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**
- **నా వడ్డెర జాతి ప్రజలు ఎన్నికలలో ఆగం కావద్దు**
- **కుట్ర రాజకీయాల పట్ల తాండూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**నవతెలంగాణ-తాండూరు, తాండూర్ రూరల్**

అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే రో హిత్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణ కేంద్రం లోని భవాని ఫంక్షన్ హాల్లో వడ్డెరల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ..తాండూరులో కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయన్నారు. 'నన్ను ఓడించడానికి విచ్చిన్నకర శక్తులు అన్ని ఒకటి అవుతున్నాయని' అన్నారు. 'మీరంతా చూస్తున్నారని నిన్నటి వరకు కొట్టుకున్న వ్యక్తులు, ఏనాడూ మోహాలు చూసుకుని వ్యక్తులు నేడు ఒకటి అవుతున్నారని' అన్నారు. 'నన్ను ఓడించడానికి ఈ శక్తులు ఒకటి అయ్యాయని ' అన్నారు. అయినా 'నేను భయపడను ఎందుకంటే నాకు ప్రజల అండ ఉంది తాండూరు ప్రజలు నాకు తోడుగా ఉన్నారు' అన్నారు. తాండూరును నాశనం చేసేందుకు పరాయి వ్యక్తులు తాండూరులో వాలిపోయారన్నారు. ఏ ఒక్క రోజూ తాండూరు కోసం సేవ చేయని నాయకులు నేడు ఓట్లు అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏ ఒక్కరోజైనా తాండూరు మేలు కోసం మాట్లాడని వ్యక్తి డబ్బుల సంచులతో టికెట్లను కొని తాండూరు ప్రజలను డబ్బులతో కొనాలని చూస్తున్నారన్నారు. అలాంటి పరాయి ఈ వ్యక్తులకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. వడ్డెర సామాజిక వర్గం సభ్యులు పరాయి వ్యక్తులు చెప్పే మాటలు విని ఆగం కావద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, నరేందర్‌గౌడ్, అడ్వకేట్ గోపాల్, వడ్డెర సంఘం నాయకులు అంతారం సర్పంచ్ రాములు, విజయలక్ష్మి, పండరి, రాము, దుర్గాపురం లక్ష్మి, పరశురాం, వడ్డే చిన్నప్ప, ఇట్లా పురం వెంకట్, వివిధ గ్రామాల వడ్డెర సంఘం నాయకులు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల బరిలో 21 మంది అభ్యర్థులు

- **ఉపసంహరించుకున్న నలుగురు**
- **గుర్తుల కేటాయింపు**
- **తాండూరు ఎన్నికల అధికారి, ఆర్డీఓ శ్రీనివాసరావు**



**నవతెలంగాణ-తాండూరు**

తాండూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో 21 మంది అభ్యర్థులు రేసులో తాండూరు ఎన్నికల అధికారి, ఆర్డిఓ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు జరిగిందన్నారు. జాతీయ, ప్రాంతీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని తెలిపారు. రోహిత్ రెడ్డి(బీఆర్ఎస్)కి కారు గుర్తు బోయిని చంద్రశేఖర్(బీఎస్పీ)కి ఏనుగు గుర్తు, బుయ్యని మనోహర్ రెడ్డి(కాంగ్రెస్) హస్తం గుర్తు, అవుటి శ్రీశైలం(నవరంగ్ కాంగ్రెస్)కి బ్యాట్ గుర్తు, గుడిసే గోపాల్ (ప్రజా వెలుగు పార్టీ)కి కెమరా గుర్తు, గౌరీ శ్రీశైలం(ధర్మ సమాజ్ పార్టీ) టార్చ్ లైట్ గుర్తు, ధర్మపురం రాంచంద్రయ్య (భారత చైతన్య యువజన పార్టీ)కి చెరుకు రైతు గుర్తు, నేనావత్ హరినాయక్(బహుజన ముక్తి పార్టీ)కి మంచం గుర్తు, నేమూరి శంకర్ గౌడ్ (జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి)కి గాజు గ్లాసు గుర్తు, మనోహర్ రెడ్డి(జన శంఖారావం పార్టీ)కి బెండ కాయ గుర్తు, మారోజూ సునిల్ (బహుజన్ లెఫ్ట్ పార్టీ)కి సాసర్ గుర్తు, విఠల్ రాథోడ్ (బ్లూ ఇండియా పార్టీ)కి మిక్సీ గుర్తు, అరవింద్ (స్వతంత్ర)కి విజిల్ గుర్తు,నొముల అనిల్(స్వతంత్ర) బూర గుర్తు, పెద్దోళ్ల ఆనంద్ కుమార్ (స్వ తంత్ర)కు గ్యాస్ సిలిం డర్ గుర్తు, మహమ్మద్ ముస్తఫా రిజ్వాన్ (స్వతంత్ర)కు చెప్పులు గుర్తు, మంబాపురం విజయేం దర్ (స్వతంత్ర)కు టూత్ బ్రష్ గుర్తు,రాథోడ్ ఆనంద్ నాయక్(స్వతంత్ర) పండ్ల బుట్ట గుర్తు, పి.రోహిత్ రెడ్డి (స్వతంత్ర)కు షిఫ్ గుర్తు, చిలుక గోపాల్ (స్వతంత్ర) కు పల్లకి గుర్తు, బి. సుమంత్ ( స్వతంత్ర)కు క్యాలీ ఫ్లవర్ గుర్తు కేటాయించినట్లు ఎన్నికల అధికారి శ్రీని వాసరావు తెలిపారు. నవంబర్ 30నఎన్నికలు డిసెంబర్ 3వ తేదిన ఫలితాలు వెలువడనున్నాయని తెలిపారు.



మండలంలోని కల్కోడ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ రాచన్న కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-మర్పల్లి**

# ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలి





- అడిషనల్ డీసీపీ నర్సింహా రెడ్డి
- పలు గ్రామాలలో పోలీసు బలగాల కవాతు

**నవతెలంగాణ-ఆమనగల్**

రాబోయే సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అందరు సహకరించాలని అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి అన్నారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మండలంలోని శెట్టిపల్లి, ఆకుతోటపల్లి, చింతలపల్లి, మంగళపల్లి తదితర గ్రామాలలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ బాల్‌రామ్ నేతృత్వంలో స్థానిక పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జర్గుటకు ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగ ప్రవర్తించిన, పోలీసుల విధులకు ఆటంక పరిచినా అట్టి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు రౌడీ షీట్స్ తెరవడం, బైండోవర్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.



# తండ్రిని గెలిపించాలని కూతుర్ల ప్రచారం

- ఆమనగల్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జైపాల్ యాదవ్ కూతుర్లు

**నవతెలంగాణ-ఆమనగల్**



ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఆయన ముగ్గురు కూతుర్లు సంగీత, జ్యోతి, వాణి తదితరులు బుధవారం ఆమనగల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక జడ్పీటీసీ సభ్యురాలు అనురాధ పత్య నాయక్‌తో కలిసి ఆయా వార్డుల్లో ఉన్న వివిధ కాలనీల్లో తిరిగి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని వారు ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలకు చెందిన మహిళలు జైపాల్ యాదవ్ కూతుర్లకు సాంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టి ఇండ్లలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, నాయకులు సయ్యద్ ఖలీల్, డేరంగుల వెంకటేష్, చలిచీమల సతీష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**జైపాల్ యాదవ్ సమక్షంలో చేరికలు**

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బుధవారం జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే



- దూసుకుపోతున్న కారు
- ఇముల్ నర్వాలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం నాయక్

**నవతెలంగాణ-కొత్తూరు**

కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రమంతా అంధకారమవుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె ఇముల్ నర్వా గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు గంటల కరెంటు సరిపోతుంది అంటున్న కాంగ్రెస్ కావాలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో తేల్చుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. కేసీఆర్ భరోసా, సౌభాగ్య లక్ష్మి తదితర పథకాల గురించి ప్రజలకు వివరించి ఓటర్లను ఆకట్టుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి సాధించుకునేందుకు మరొకసారి బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని ఆమె ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ విభిన్న రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో అభివృద్ధికి చిహ్నమైన కారు గుర్తుపై ఓటేసి అంజన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అజయ్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెంట నోళ్ల యాదగిరి, యాదగిరి, గోపాల్ నాయక్, శ్రీరాములు యాదవ్, తస్లీమ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రషీద్, ఇంద్రసేనారెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు వివాదంలో మహిళ మృతి

- మా స్థలం నుంచి సీసీ రోడ్డు వేయొద్దని మహిళ ఆందోళన
- మూడు రోజులుగా వార్డు సభ్యుడు, మహిళ మధ్య ఘర్షణ
- కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్న మహిళ

**నవతెలంగాణ-షాద్‌నగర్**



సీసీ రోడ్డు వివాదంలో మహిళ మృతి చెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మొగిలిగిద్ద గ్రామానికి చెందిన లక్ష్మమ్మ (54) అనే మహిళ ఇంటి ముందు సీసీ రోడ్డు వేస్తామని వార్డు సభ్యుడు తబ్రేజ్ చెప్పడంతో నా సొంత ఇంటి స్థలంలో వేయరాదని మృతురాలు వాగ్వివాదానికి దిగింది. మూడు రోజుల నుండి ఇద్దరి మధ్యన ఘర్షణ జరగడంతో తబ్రేజ్ వార్డు సభ్యుడు మేము తప్పకుండా రోడ్డు వేస్తామని చెప్పడంతో మనస్తాపానికి గురైన లక్ష్మమ్మ మంగళవారం సాయంత్రం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పు అంటించుకుంది. దాంతో తీవ్రంగా గాయపడిన మహిళను షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతురాలి కుమారుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా భారీగా పోలీసులు మోహరించారు.





# అక్కా మీ ఓటు బీఆర్ఎస్‌కే..

- ఎమ్మెల్యే కోడలు మౌనికా రెడ్డి
- ఇపట్నం మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి**

'అక్కా ఈ సారి మీ ఓటు బీఆర్ఎస్‌కే వేయాలి. మళ్లీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలవాలి. అప్పుడే మహిళలకు రక్షణ కలుగుతుంది' అని ఎమ్మెల్యే కోడలు మంచిరెడ్డి మౌనిక ప్రశాంత్‌కుమారెడ్డి అన్నారు. ఇ.పట్నం మున్సిపాలిటీలో 8,9,10 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇంటి ఆడ పడుచులకు బొట్టు పెట్టి ఓట్లు అడిగారు. మరో సారీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ దపా గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అల్వాల వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్ నీలం స్వేతబాలు, ఎండీ సుల్తాన్, నాయకులు శెట్టి శివకుమార్, డైరెక్టర్ మిర్యాణం కిరణప్పా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం





**నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి**

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచార నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ గెలుపుతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలకు వివరించారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీని రావాలంటే సీపీఐ(ఎం) గెలవాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. కమ్యూనిస్టుల డిమాండ్ మేరకే యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కానీ బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు అధికారం చేపట్టిన తర్వాత మున్సిపాలిటీ ప్రాంతాల్లో ఉపాధి హామీని తొలగించాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని నేటికీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ పట్టణ ప్రాంతాల్లోని పేదలను పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని రోడ్ల వ్యవస్థ అధ్వానంగా మారిందని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొన్ని వార్డుల్లో మాత్రం హడావిడి పనులు చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు.



## నూతన టెక్నాలజీ అమలులో ఆహార భద్రత అంశం కీలకం

- తెలంగాణా రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి ఎం.రఘునందనరావు

**నవతెలంగాణ-రాజేంద్రనగర్**

వ్యవసాయ రంగంలో నూతన టెక్నాలజీలని అమలు చేసేటప్పుడు ఆహార భద్రత అంశాన్ని దష్టిలో పెట్టుకోవాలని తెలంగాణా రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇంఛార్జి ఉప కులపతి ఎం.రఘునందనరావు తెలిపారు. హరిత విప్లవం దేశంలోని అనేక రంగాలు స్వయం సమృద్ధిని సాధించి ముందుకెళ్ళడానికి కారణమైందని వివరించారు. మొక్కల ఆరోగ్య యాజమాన్యం-ఆవిష్కరణ, సుస్థిరత అన్న అంశంపై నాలుగు రోజుల పాటు సాగే అంతర్జాతీయ సదస్సుని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో ప్రారంభించారు. శాస్త్రవేత్తలు ఏ అవిష్కరణ, పరిజ్ఞానాన్ని అందుబాటు లోకి తీసుకొచ్చినా ఆహార భద్రత అంశాన్ని మర్చిపోకూడదని ఆయన స్పష్టం చేశారు. భూసార క్షీణత, నీటి కాలుష్యం వంటి ప్రధాన సవాళ్ళని నేడు ఎదుర్కొంటున్నామని రఘునందనరావు వివరిం చారు. అదే విధంగా రైతులకి సరైన సమాచారం చేరకపోవడం వల్ల ఎరువులు, పురుగుమం దుల వినియోగం అధికమైందని దీనిపై శాస్త్రవేత్తలు దృష్టి పెట్టాలని సూచించారు. జీవ ఎరువులు, ప్రెసిషన్ వ్యవసాయ పద్ధతులకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వాతావరణ మార్పులు, ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగం వల్ల మానవ, మొక్కల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతోందని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మీదేవి అభిప్రాయపడ్డారు. పర్యావరణ పరిరక్షణకి తోడ్పడే విధానాలు, టెక్నాలజీల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని,నూతన వంగడాలని రూపొందించాలని ఆమె సూచించారు. ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పడి 50 ఏండ్లు అయినా సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనపర్చినవారికి పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అదనపు డైరెక్టర్ జనరల్ సునీల్ చంద్ర దూబే, ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండి యా ప్రెసిడెంట్ డాక్టర్ బి.శరత్ బాబు, ధనూక అగ్రిటెక్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్.జి.అగర్వాల్, శ్రీ బయోటెక్ ఈస్థటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డాక్టర్ కె.ఆర్.కె రెడ్డి, విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## బరిలో 28మంది అభ్యర్థులు

- ముగిసిన ఉపసంహారణ గడువు

**నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి**

నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది. ఇక ఇబ్రహీంపట్నం ఎన్నికల బరిలో 28 మంది మిగిలారు. మొత్తం 39 మంది అభ్యర్థులు, 58 సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు. వాటిలో నాలుగు నామినేషన్ల తిరష్కరణకు గురయ్యాయి. ఇక మిగిలిన 35మంది అభ్యర్థుల్లో ఏడుగురు అభ్యర్థులు మంగళవారం, బుధవారం తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. 28 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో టీసీపీఐ అభ్యర్థి కొంతం మాధవరెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు నోమలు కార్తీక్ కుమార్, తరిగొప్పల మహేందర్, రమావత్ పద్మనాయక్, దండెం రాంరెడ్డి, గుండాలు చిక్కుడు, డబ్బికార్ శ్రీనివాస్ ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. కాగా ఎన్నికల గుర్తుల కేటాయింపు కోసం ఎలక్షన్ కమిషన్ అనుమతికి జాబితాను పంపినట్లు ఆయన తెలిపారు.

## 'నార్సింగిలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం'



**నవతెలంగాణ-గండిపేట్**

నార్సింగిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో నాలుగో సారి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించు కుంటామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపుతో అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలందరికీ అందిస్తామన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రకాష్ అన్నను ఈసారి లక్ష మెజారిటీతో గెలిపించు కుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు దయానంద్ స్వరూప్ మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు పెట్టె కాంగ్రెస్ మళ్లీ అవసరమా







- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్‌షో
- కిషన్‌రెడ్డి ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం

**నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి**

50 ఏండ్ల పాటు కష్టాలు పాలు చేసిన కాంగ్రెస్ మళ్లీ అవసరమా అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలుకొని తెచ్చుకోవద్దన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడ, చెర్లపటేల్‌గూడ, కర్ణగూడ, పోచారం, ఉప్పరిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే కష్టాలు తప్పవన్నారు. విజన్ కలిగిన బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీలకు పెద్దపీఠ వేశారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్, రూ.5,016 ఆసరా పింఛన్, రూ.16000 రైతుబంధు సాయం, రూ.3000 సౌభాగ్యలక్ష్మీ పథకం అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో సాగునీటిని సాధిస్తామని చెప్పారు. లక్ష ఎకరాలకు సాగునీటిని అందించి తీరుతమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు భరత్ రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బుగ్గరాములు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బూడిద రాంరెడ్డి, మండల కార్యదర్శి బాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు నాగటి నాగమణి, సర్పంచ్ అశోకవర్ధన్ రెడ్డి, కత్తుల పవిత్రకుమార్, హంసమ్మ, మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు బుచ్చిరెడ్డి, ఏనుగు నలేందదర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్యను గెలిపించాలి







- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి

**నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి**

ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి పిలుపునిచ్చారు. పోచారం, ఉప్పరిగూడ గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కప్పాడు, కర్నంగూడ, తుర్కగూడ, చెర్లపటేల్‌గూడ, పోచారం, ఉప్పరిగూడ, నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాల్లో ప్రజానాట్యమండలి కళాకారుల విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ బృందానికి సీఐటీయూ జిల్లానాయకులు బుగ్గరాములు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టులను గెలిపించటం ద్వారానే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అవకాశవాద, డబ్బు రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. నేటి పరిస్థితుల్లో చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉంటే కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల, మహిళలు, వత్తిదారులు, విద్యార్థి, యువజనుల సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. చట్ట సభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల పేదలపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. వాటిని ప్రశ్నించే వారే కరువయ్యారన్నారు. అందుకే ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు రామకృష్ణారెడ్డి, పంది జంగయ్య, టి నర్సింహ, ప్రజానాట్య మండలి కళాకారులున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి



- ప్రకాష్‌గౌడ్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలి
- ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

**నవతెలంగాణ-గండిపేట్**

ఈ నెల 30న నిర్వహించేశాసనసభ ఎన్నిక పోలింగ్‌లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నరసింహ, చైర్‌పర్సన్ రేఖ యాదగిరి తెలిపారు. బుధవారం గండిపేట్ మండలం మట్టినాగులపల్లి గ్రామంలో సీనియర్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఒక్కరికి న్యాయం జరగలేదన్నారు. రాజేంగ్రనగర్‌ను అభివృద్ధి చేస్తున్న ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఎన్నికల ముందు ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేసినట్టు తెలిపారు. మళ్లీ ఇప్పుడు ప్రకటించిన పథకాలను గెలుపొందిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, సహకార సంఘ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, నాయకులు విష్ణువర్ధన్ పరివేద రాజు బక్కని సాయి మాజీ ఎంపీటీసీలు ధారా వెంకటేష్ నాగేష్ యాదవ్, కౌన్సిలర్ శివారెడ్డి డైరెక్టర్లు మహేష్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ తోల్కట్ట కృష్ణ , నాయకులు బిక్షపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-మహేశ్వరం

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని రోజురోజుకూ బీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 15 మంది నాయకులు వార్డు సభ్యులు వీరిబాబు ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ మంత్రి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో అభివద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి చెందాలంటే, మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆమె కోరారు. నియోజక వర్గంలో జరుగుతున్న అభివద్ధి పనులను చూసి కారు గుర్తుపై ఓటును వేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారు కల్లెం వంశీ, భరత్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, హరీశ్, గనీ, హన్మంతు, మహేశ్, శ్రీకాంత్ పటేల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మినాజ్‌పటేల్, మునగపాటి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు క్రిష్ణయాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించాలి

- చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మిరమణారెడి



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించి, ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని సింగప్పగూడ, న్యాలట, రామననగూడ తదితర గ్రామల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, సులోచన్



ఆంజనేయులు గౌడ్, గాయత్రి గోపాలకృష్ణ, రహిమాబేగం, లక్ష్మి సత్యనారయణ, కేసారం శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య, నడిమొళ్ల లావణ్యశంకర్, నరహరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, ఓబీసీ సేల్ మండలాధ్యక్షుడు ఎదిరే రాములు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, చేవెళ్ల పట్టణ అధ్య క్షులు జైపాల్ రెడ్డి, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ యాదగిరి, ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, నాగుల్ రెడ్డి, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

# చెక్ పోస్టులలో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

- ఎక్సైజ్ జిల్లా అధికారి నవీన్ చంద్ర




నవతెలంగాణ-కొడంగల్

అక్రమ మద్యం పట్ల గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ జిల్లా అధికారి నవీన్ చంద్ర అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు జిల్లా ఎక్సైజ్ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యంపై గట్టి నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. మద్యం అక్రమ నిల్వలు, అమ్మకాలు, రవాణా జరిపే వారి పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోడంగల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నందిగాం సైదులు, రావులపల్లి చెక్ పోస్ట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొయినాబాద్‌లో రోడ్ షో

- హాజరుకానున్న మంత్రి కేటీఆర్
- నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలి

నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ మొయినాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యాక్రమంలో భాగంగా రోడ్డు షో ఉద యం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రోడ్డు షోకు నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్, నవాబ్‌పేట, షాబాద్, శంకర్‌పల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం

- ఆయన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని జయప్రదం చేయండి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్

నవతెలంగాణ-యాచారం

నేడు మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. మొదటగా ఉదయం 7 గంటల నుంచి మండల పరిధిలోని కుర్మిద్దలో ఎమ్మెల్యే ప్రచారం ప్రారంభమై తాడిపర్తి, నానక్ నగర్, మేడిపల్లి, మల్కీ జ్ గూడ, యాచారం, తక్కళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం మల్కీజ్ గూడలో మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు ఉంటుందని తెలిపారు. అనంతరం మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికేం దుకు బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రజ లను భారీగా సమీకరించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిలో నిమగ్నమయ్యారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులంతా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వివరించి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పేర్కొన్నారు.

## దేవునిఎర్రవల్లి గ్రామంలో బీజేపీ ప్రచారం



నవతెలంగాణ-చేవెళ్ల

అభివృద్ధి జరగలంటే బీజేపీ ఓటు వేసి గెలిపించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం ఓటర్లను కోరారు. బుధవారం చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ, కర్నాటక ఎమ్మెల్యే చంద్రప్ప పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికి మద్దతు తెలిపిన ఆడబిడ్డలకు, నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం గొల్లగూడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రత్నం ఆధ్వర్యంలో యువకులు బీజేపీలో చేరారు. దేవుని ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్, చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ శ్యామలయ్య తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం వారికి కండువాలు వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. అలాగే టీడీపీ నాయకులు సాలే మాణిక్యం కూడా బీజేపీలో చేరారు.

## నేటి బాలాలే రేపటి పౌరులు



- కేవీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-దోమ

నేటి బాలలే రేపటి పౌరులని అందుకని విద్యార్థులు ఆ దిశగా ప్రయత్నిస్తూ ఉన్నత శిఖరాలని అధిరోహించాలని కేవీ పాఠశాల అధ్యాపకుల బృందం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని క్రాంతి విద్యాలయం పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు బాలల దినోత్సవన్ని ఘనంగా జరుపుకున్నారు. చదువుతో పాటు విద్యార్థులు సంస్కృతీ సాంప్రదాబద్ధమైన కళను నేర్చుకోవాలని ఉపాధ్యాయులు అన్నారు. వివిధ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషనర్ కుమార్, పీఈటీ ఎన్టీఆర్ శంకర్, అధ్యాపకుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మీ బిడ్డకు మరోసారి పట్టం కట్టండి



- ఎమ్మెల్యే తల్లి జడ్పీటీసీ ప్రమోదిని

నవతెలంగాణ-తాండూరు

'మీ బిడ్డ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టండి' అని జడ్పీటీసీ ప్రమోదిని కోరారు. బుధవారం బషీరాబాద్ మండలంలోని నవల్గా గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఆమె గ్రామస్తులకు వివరించారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని వాటి ద్వారా ఎంతో మంది పేదల లబ్ధి పొందుతున్నారని ఆమె తెలిపారు. ఎమ్మెల్యేకు సొంత మండలమైన బషీరాబాద్ సొంత మండలంలో భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

- మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం



నవతెలంగాణ-బంట్వారం

మర్పల్లిలో గురువారం మంత్రి కేటీఆర్ రోడ్‌షోలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మైబు సుభాని దర్గా ఉత్సవాలు



నవతెలంగాణ-చౌడాపూర్

మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో గార్మెనెల సందర్భంగా మైబు సుభాని దర్గా వద్ద గంధం ఉత్సవాలను గ్రామపెద్దల ఆధ్వర్యంలో వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా గ్రామస్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో గులాబీ హోరు కారు జోరు

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు





నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్‌లోని వివిధ వార్డుల్లో గులాబీ హోరు..కారు జోరు.. కొనసాగుతుంది. పట్టణంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి ప్రచార కార్యక్రమం వాళ్ళతో పట్టణంలో దూసుకుపోతున్నారు. తాండూరు మున్సిపల్ వ్యాప్తంగా రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆమె ప్రచారంలో అభివృద్ధికే తమ ఓటు అంటూ ప్రత్యర్థుల గుండెల్లో గుబులు లేపుతున్న వైనం కనిపిస్తుంది. ఎమ్మెల్యే విజయాన్ని అభ్యర్థిస్తూ తాండూరు మున్సిపల్ వ్యాప్తంగా వివిధ వార్డులలో పర్యటించి భారీ మెజార్టీ అందించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు ప్రజలను కలుస్తున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతూ 'ఆయన వెంటే మేముంటాం' అని భరోసా కల్పిస్తున్నారు. తాండూర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేను అసెంబ్లీకి మరోసారి పంపాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపే అడుగులు అందుకే చేరికలు



- ఖాళీ అవుతున్న కాంగ్రెస్
- గులాబీ కండువా కప్పుకున్న తాండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హలీం
- విజయం వైపు బీఆర్ఎస్

నవతెలంగాణ-తాండూరు

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, మహిళలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. బుధవారం బషీరాబాద్ మండలం దామర్చెడ్, కాసింపూర్, తాండూరు మండలం ఎల్మేకన్నె, సిరిగిరిపేట్, గోనూర్, యాలాల మండలం కొకట్, జుంటుపల్లి గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువత బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా అన్నారు. యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఉంటుందన్నారు. రైతు వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ అవలంబిస్తున్నదని, ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# 'కొప్పుల మహేష్ రెడ్డి గెలుపు ఖాయం'



నవతెలంగాణ-పరిగి

పరిగిలో ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి గెలుపు ఖాయమని పరిగి మున్సి పల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని 9వ, 12వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సహకారంతో పరిగి మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పరిగి మున్సి పల్‌లో ఇప్పటికే రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని నేడు సంక్షేమ పథకాలే ప్రజా దరణ పొందుతున్నా యన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డిని గెలిపించండి




నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సోదరి అర్చనా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి మహేష్ రెడ్డి గెలుపునకు ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని కుటుంబాలకూ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బృంగి శ్రీశైలం, వెంకటేష్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌తోనే సకల జనుల సంక్షేమం

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో తాండాల్లో కసిరెడ్డి విస్తృత ప్రచారం

**నవతెలంగాణ-ఆమనగల్**

కాంగ్రెస్‌తోనే సకల జనులకు సమన్యాయం సాధ్యమవుతుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు కడ్తాల్ మండలంలోని గోవిందాయిపల్లి, కర్కల్ పహాడ్, కోళ్ళగుండు, వంకరాయి, గోవిందాయిపల్లి, నార్ల కుంట తాండాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ముఖ్య అతిథులుగా అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ హాజరై మాట్లాడారు. రెండు పర్యాయాలు మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి అప్పుల తెలంగాణగా చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్రూం ఇండ్లు తదితర హామీలను తుంగలో తొక్కి పూటకో పథకంతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్ నాయకుల కుట్ర పూరిత వాగ్దానాలను ప్రజలు తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలని వారు పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా ఆమనగల్ కడ్తాల్ మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, తెల్లమల్ల జగన్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, వస్పుల మానయ్య బీమర్ల అర్జున్ రెడ్డి, కృష్ణ నాయక్, అలీం, ఖాదర్, కాలే మల్లయ్య, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఇంటి నిర్మాణానికి సామాగ్రి అందజేత

**నవతెలంగాణ-తలకొండపల్లి**

మండల పరిధిలోని మాదాయపల్లిలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన భయ్యా నరసింహ ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పీటీసీ వెంకటేష్, తన ట్రస్టు ద్వారా సిమెంట్ ఇప్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి రామస్వామి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ఏడు మంది నామినేషన్ల ఉపసంహరణ

- అసెంబ్లీ ఎన్నికల బరిలో 14 మంది పోటీ

**నవతెలంగాణ-షాద్‌నగర్**

షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏడూ మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బుధవారం జరిగిన ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా తమ నామినేషన్లను సొంతంగా ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించారు. దీంతో అసెంబ్లీ బరిలో 14 మంది పోటీలో ఉంటారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. వెంకట మాధవరావు విలేకరులకు తెలిపారు. ఉప సంహరించుకున్న వారిలో ఆలుగడ్డ ఇందిర, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, మఠం శశిధర్, సింగపగ శివకుమార్, అందే రాజేశ్వర్, పల్లె సత్యనారాయణ, ఎమ్మే సంతోష్ కుమార్ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావు తెలిపారు.



## కాంగ్రెస్ గెలిస్తే రైతులకు బాధలు తప్పవు

- ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

**నవతెలంగాణ-షాద్‌నగర్**

కాంగ్రెస్ గెలిస్తే రైతులకు బాధలు తప్పవని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు ప్రతి ఒక్కరూ చూశారని అలాంటి రోజులు మళ్లీ రాకూడదని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని చౌదరిగూడ మండలంలోని గుంజల్ పహాడ్, జాకారం, వాచ్య తండాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి కష్టాల పాలు కాకూడదని, మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే ఇంకా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రైతుల బాధలు తెలిసిన కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రజలందరూ ఆలోచించి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



## మృతుల కుటుంబాలకు జడ్పీటీసీ ఆర్థికసాయం

**నవతెలంగాణ-ఆమనగల్**

కడ్తాల్ మండలంలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన జెమ్లా, హరియాతో పాటు న్యామతాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ దాస్ కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ బుధవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ప్రియా రమేష్, మాజీ ఎంపీటీసీ సువాలి పంతు నాయక్, నాయకులు గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎఫ్‌బీలో చేరిన కొడి చర్ల యువకులు

**నవతెలంగాణ-కొత్తూరు**

షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు దీటుగా ఏఐఎఫ్‌బి పార్టీ ప్రచారాన్ని నిర్వహిస్తుంది. ప్రజల్లో పార్టీకి అపూర్వ స్పందన వస్తుండడంతో పలువురు ఆ పార్టీలో చేరుతున్నారు. మండలంలోని కొడి చర్ల గ్రామ సర్పంచ్ వెంక రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, భావన్య మాణిక్యం, ఆనంద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, బ్రహ్మ మల్లారెడ్డి, కిరణ్, జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్యం, చుక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి లంగిడి గేమ్స్‌కు ఎంపికైన విద్యార్థులు

**నవతెలంగాణ-ఆమనగల్**

ఆమనగల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి లంగిడి గేమ్స్‌కు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన స్పందన, స్వాతి, శివాణి, విజయ తదితరులు మహారాష్ట్రలోని థానే జిల్లాలో జరిగే జాతీయ స్థాయి లంగిడి గేమ్స్‌లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.





# కల్వకుర్తిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ ముఖ్య నాయకులు

**నవతెలంగాణ-తలకొండపల్లి**

కల్వకుర్తిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని వెల్జాల్, మాధాయపల్లి, గడ్డ మీతండా గ్రామపంచాయతీ ఆల్లకుంట తండాలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసినట్టు తెలిపారు. ఇప్పుడు ప్రకటించిన పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, శ్రీకాంత్ యాదవ్, నాయకులు యాదయ్య విజయ్, శ్రీరామ్, బుచ్చయ్య, రమేష్, సుధాకర్, విజయ్, అంజి, బుచ్చయ్య పాపయ్య, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దశరత్ నాయక్, ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, రైతు కమిటీ అధ్యక్షులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

## హస్తం గుర్తుకు ఓటేయండి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కోరారు. లేక్ వ్యూ అపార్ట్మెంట్స్‌లో కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఇలియస్ షరీఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

## పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ పరిధిలోని నర్మదా నర్సింగ్ హెూమ్ సమీపంలో గల మాధవరావు లైన్‌లో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్ స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. గత రెండు ఏళ్ళుగా రోడ్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కాలనీ వాసులకు నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణంతో పనుల ప్రారంభంతో ఎట్టకేలకు ఊరట లభించిందని, కాంట్రాక్టర్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల శ్రీను, ఆకుల అభిషేక్,స్థానికులు సోమిశెట్టి శ్రీనివాస్, బ్రహ్మం, రవీందర్ రెడ్డి, రమేష్, రామ్‌మోహన్, విజయ్ పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో చిల్డ్రన్స్ డే వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

వీఫర్ ఆర్ఫన్స్ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ రాకేష్ చేర్యాల పిల్లలను సంతోషపెట్టడానికి ఉచితంగా మ్యాజిక్ షో ప్రదర్శించి ఆటపాటలతో వారి కానుకలను అందజేశారు. పదో తరగతి చదువుకునే వారికి రానున్న బోర్డ్ ఎగ్జామ్స్ కోసం ఆల్ ఇన్ వన్ క్వశ్చన్ బ్యాంక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లూయిస్, మౌలా నా, వినీత్, సాకేత్, రూప, గౌతమ్, దుర్గాప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది. ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకులు ముఠా జై సింహ నియోజకవర్గంలోని రామ్ నగర్ డివిజన్ లంబడి తండా, కమాన్ బస్తీ శ్రీ రామ్ నగర్, తదితర బస్తీల్లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో గల్లీలో నూతన డ్రైనేజీ పైప్ లైన్ వీడీసీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు.

# ప్రసాద్‌కుమార్‌కు బ్రహ్మరథం


- నియోజకవర్గంలో కొనసాగుతున్న హస్తం జోరు



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ నియోజకవర్గంలో హస్తం జోరు కొనసాగుతోంది. ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నిర్వహించే ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ మండలం సిద్దులూరు, కొటాల గూడెం పీరంపల్లి, పులుసు మామిడి, పాతూరు కామారెడ్డిగూడా, బురాన్‌పల్లి, గొట్టిముక్కుల, యాచారం గ్రామాల్లో ఆయన ప్రచారం కొనసాగింది. వికారాబాద్ మండలం కోటాలగూడెం, పీరంపల్లి గ్రామాలలో గడ్డం ప్రసాద్ కుమార్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను బొంద పెడితేనే తెలంగాణకు మంచి రోజులు వస్తాయని అన్నారు. హామీలు బారెడు చేతలు మూరెడు అన్న చందంగా ప్రజలను మోసం చేస్తూ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని గులాబీ నాయకులు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వారి మాటలను నమ్మొద్దని సూచించారు. చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కోటమర్పల్లి గ్రామంలో గడ్డం ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య ప్రచారం నిర్వహించారు.







## కుట్రలు, కుతంత్రాలతో కాదు

# రాజకీయంగా ఎదుర్కోవాలి

- ముషీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ- ముషీరాబాద్

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తుందని, కుట్రలు, కుతంత్రాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని దానికి చిక్కడపల్లి ఏసీబీ వత్తాసు పలుకుతున్నారని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వకుండా చిక్కడపల్లి ఏసిపి బీఆర్ఎస్ పార్టీ కోవర్టుగా వ్యవహరిస్తు న్నారన్నారు. తాను పాదయాత్రకు అనుమతికి దరఖాస్తు చేసుకొని రెండు మూడు రోజులు గడిచిన కావాలని అధికార పార్టీకి కొమ్ముకాస్తూ అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసు యంత్రాంగంపై చట్ట పరంగా పోరాడుతామన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వామని, అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. తన నామినేషన్‌లో తప్పులు వెతుకుతూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నారన్నారు. నామినేషన్‌లో ఏదైనా తప్పులు ఉంటే ఎన్నికల అధికారులు చూసుకుంటారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ తన కోవర్టులతో కలిసి రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక తన అధికారులతో ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నించారు. తన కుమా రులు ఎవరిపై ఆధారపడిలేరని స్వతంత్రంగా జీవిస్తున్నారని అందువలన డిపెండింగ్ కాలం ను ఖాళీగా వదిలి వేశానన్నారు. రెండుసార్లు ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందానని ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు రాజకీయంగా తనను ఎదుర్కొ నే స్థాయి లేదన్నారు. అందువలన ఇటు వంటి దొడ్డిదారి పనులు చేస్తున్నారన్నారు. తన యుద్ధం ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌తోనని వారిని రాష్ట్రం నుంచి తరిమికొడతానన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తించి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది ఎంపీలం పార్లమెంట్‌లో పోరాడి రాష్ట్రాన్ని సాధించామన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ అవినీతి చిట్టాల త్వరలో బయట పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ అనిల్ పాల్గొన్నారు.

# ముఠా గోపాల్ గెలుపునకు పనిచేస్తాం

- బీఆర్ఎస్ అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపు కోసం కార్యకర్తలమంతా ఏకమై ఐక్యంగా పనిచేస్తా మని బీఆర్ఎస్ అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అడిక్ మెట్ డివిజన్ లక్ష్మమ్మ పార్కు, గణేష్ నగర్, దేవి హై స్కూల్, మదర్ స్కూల్ గల్లీ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఈ పాద యాత్రలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, నేత శ్రీనివాస్, అస్లాం, నాగులు, టైలర్ శ్రీని వాస్ పాల్గొన్నారు.

## బాలల హక్కులపై చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఆశ్రిత రెయిన్ బో హెూమ్ , నెట్‌వర్క్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ , బాల్య మిత్ర నెట్ వర్క్ , కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు పలు ప్రాంతాలు, విద్యాసంస్థల్లో బాలలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాలలు బాగా చదువుకోవాలని, బడి మానేయెద్దని సూచిస్తామన్నారు. బాల కార్మిక వ్యవస్థపై, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ మోసాలు, పిల్లలపై అత్యాచారాలు, బాలల హక్కులు తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. బాలల హక్కులపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. బాలల హక్కులపై చైతన్యం కల్పించే దిశగా ఈ కార్యక్రమాలు ఉంటాయని ఆశ్రిత సంస్థ డైరెక్టర్ సిద్ధలింగప్ప నాగరాజా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. ఎఫ్ సంస్థ నుండి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని, గత పదిహేను సంవత్సరాల నుండి అవిశ్రాంతంగా పిల్లల హక్కుల కోసం పని చేస్తున్న పలు కార్యకర్తలను నేడు సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సన్మానం పొందిన పర్వతాలు, శేఖర్, నూర్జహాన్ సంధ్య మాట్లాడుతూ ఈ సత్కారం మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రెయిన్ బో ఫౌండేషన్ ఇండియా సంస్థ నుండి క్రాంతి కిరణ్ , అహరోను, శివ, సమద్, ఆశ్రయ్ బాల తేజస్సు సంస్థ నుంచి నవీన్ రాజ్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ సంతోష్ పాల్గొని కార్యకర్తలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనిత, మమతా, వెంకటేష్, సందీప్, శిరీష, ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.